క్లుప్తంగా

క్రీడాకారులకు ఎస్పీ అభినందన

కొత్తగూడెంటౌన్: రాష్ట్రస్థాయి ఉషు పోటీలలో పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అభినందించారు. బుధవారం కొత్తగూడెంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో క్రీడాకారులు, కోచ్ బి.సాగర్ ఎస్పీ రోహిత్‌రాజును కలిశారు. సిరిసిల్లలో ఈ నెల 26, 27, 28 తేదీలలో రాష్ట్రస్థాయిలో జరిగిన ఉషు పోటీలలో జిల్లాకు చెందిన బి.హరి రాం నాయక్, బి.సాగర్, బి.యువన్‌తేజ, బి.సాత్విక్ నాయక్, జి. లౌకిక, జి.శ్రామిక్ కుమార్, జె.అక్షయ, జి.అలేఖ్య బంగారు, వెండి పతకాలను సాధించడంతో పాటు మే నెలలో తమిళనాడు, రాజస్థాన్‌లలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎస్పీకి వివరించారు.

‘డయల్ యువర్ డీఎం’కు స్పందన

చుంచుపల్లి: కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ బుధవారం నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభించింది. కొత్తగూడెం నుంచి హైదరాబాద్‌కు ఉదయం 3 గంటలకు డీలక్స్ బస్సును నడపాలని కోరారు. కొత్తగూడెం నుంచి మంచిర్యాల, బెల్లంపల్లి రూట్లకు ఏసీ బస్సులను కేటాయించాలని డీఎం దృష్టికి తెచ్చారు. ఖమ్మం వెళ్తున్న ఆర్డినరీ బస్సులకు లిమిటెడ్ హాల్ట్‌లు విధించాలని కోరారు. వీటిని పరిశీలిస్తామని డీఎం ప్రయాణికులకు హామీ ఇచ్చారు.

ట్రైకార్ రుణాలకు లబ్ధిదారుల ఎంపిక

ఇల్లెందు: ఇల్లెందు మున్సిపాలిటీలో బుధవారం ట్రైకార్ రుణాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. 2025–26 సంవత్సరానికి మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో 154 మంది దరఖాస్తు చేసుకున్నారు. సీఆర్‌సీ భవనంలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు 110 మంది యువకులు హాజరయ్యారు. ఇదిలా ఉండగా 84 యూనిట్లు ఉన్నాయి. బ్యాంకర్ల సమక్షంలో జరిగిన ఈ ఎంపికలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మేనేజర్ అంకుషావలీ, బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన ‘పది’ విద్యార్థులు

శ్రీవిద్య విద్యాలయ ప్రతిభ

కొత్తగూడెంఅర్బన్: శ్రీవిద్య విద్యాలయం విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాలలో సత్తా చాటారు. మొత్తం 45 మందికి 45 మంది ఉత్తీర్ణత సాధించి వందశాతం ఫలితాలు సాధించారని సీఈఓ కృష్ణచైతన్య తెలిపారు. ఎరగరాజు బిందు, బిందుసహస్ర, చింతాల జోష్ణశ్రీ 581 మార్కులు సాధించినట్లు చెప్పారు. విద్యార్థుల విజయానికి సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

త్రివేణి పాఠశాలలో..

త్రివేణి పాఠశాల విద్యార్థిని ఆర్.రిషికశ్రీ 593 మార్కులు సాధించి స్టేట్ 4వ ర్యాంకు సాధించిందని త్రివేణి, కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ తెలిపారు.

ఎస్‌ఆర్‌డీజీ స్కూల్ ప్రభంజనం...

ఎస్‌ఆర్‌డీజీ పాఠశాలలో శివచరణ్, మణివర్ధన్ 584, భార్గవ్ 571, రిత్విక, ప్రసన్న గాయత్రి 570, మధుశ్రీ 569, నైతిక్ 561, శ్రావణి 554, 37 మంది 500 ఆపై మార్కులు సాధించారు.

శ్రీరాగా టాప్..

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధి శ్రీరాగా స్కూల్ నూరు శాతం ఫలితాలు వచ్చాయి. జాహ్నవి 553, ఓ.నీరజ్ 526, శివశంకర్ 526, రమ 505, రషీద 502 మార్కులు సాధించారు. అదేవిధంగా లక్ష్మీదేవిపల్లి చాతకొండ హైస్కూల్ విద్యార్థిని ఎండీ ఆశ్రఫికి 504 మార్కులు సాధించింది.



ఎండీ ఆశ్రఫి, 504 మార్కులు, చాతకొండ హైస్కూల్

డీపీవీ పాఠశాల హవా

పాల్వంచ: కేటీపీఎస్ డీపీవీ పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. డి.కార్తీకరెడ్డి 588, పి.బ్లెస్సీ స్కావీయర్ 584, ఎస్.నాగజ్యోతి 574, డి.అంజు 571, ఆర్.జసింతా రోస్ 566 మార్కులు సాధించారు.

పాల్వంచరూరల్: మండలంలోని ఐదు ప్రభుత్వ హైస్కూల్, రెండు గురుకులాలు, రెండు ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. పాండురంగాపురం, యానంబైల్ హైస్కూళ్లలో వందశాతం, జగన్నాథపురం హైస్కూల్‌లో 75శాతం, పునుకుల హైస్కూల్ 93 శాతం, నాగారం హైస్కూల్‌లో 82శాతం ఉత్తీర్ణత సాధించారు.



శ్రీవిద్య పాఠశాలలో బిందును అభినందిస్తున్న కృష్ణచైతన్య

ఆశ్రమ పాఠశాలలో...

కిన్నెరసాని గిరిజన ఆశ్రమ పాఠశాలలో 97శాతం, ఉల్వనూరు బాలికల ఆశ్ర మ పాఠశాలలో వందశా తం, కిన్నెరసాని డ్యామ్‌సైడ్ గిరిజన గురుకుల పాఠశాలలో 98.43 శాతం ఉ త్తీర్ణత సాధించారు. అదేవిధంగా లక్ష్మీదేవిపల్లిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో 68 మందికి 62 మంది, బాలికల పాఠశాలలో 77కి 73 మంది ఉత్తీర్ణతను సాధించారని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తెలిపారు.



డి.విజయలక్ష్మి, 502 మార్కులు, ఉల్వనూరు ఆశ్రమ పాఠశాల

సుజాతనగర్ మండలంలో 84.07 శాతం

సుజాతనగర్: బుధవారం విడుదలైన ఎస్సెస్సీ ఫలితాలలో మండలంలోని విద్యార్థులు 84.07 శాతం ఉత్తీర్ణత సాధించారు. సింగభూపాలెం జిల్లా పరిషత్ పాఠశాల, మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల్లోని విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించారు.



మదార్ సాహెబ్, 549 మార్కులు, గురుకుల పాఠశాల

సెయింట్ జోసఫ్‌లో నూరుశాతం..

సింగరేణి(కొత్తగూడెం): చుంచుపల్లి మండలం ధన్‌బాద్‌లోని సెయింట్ జోసఫ్ పాఠశాల నూటికి నూరుశాతం ఫలితాలు సాధించింది. అహ్మద్ 581 మార్కులు సాధించాడు.

జూలూరుపాడు: పాపకొల్లు, జూలూరుపాడు, గుండెపుడి, కాకర్ల, పడమటనర్సాపురం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతోపాటు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన 304 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 293 మంది ఉత్తీర్ణులైనారు. 96.38 శాతం ఉత్తీర్ణత సాధించారు. జూలూరుపాడు హైస్కూల్ 94 శాతం, పడమటనర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 98.68 శాతం, పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 94 శాతం, కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 99 శాతం, గుండెపుడి హైస్కూల్ 99 శాతం ఉత్తీర్ణత సాధించాయి. జూలూరుపాడు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. పడమటనర్సాపురం ఏజీహెచ్‌కు చెందిన విద్యార్థులు 98.68 శాతం, వెంగన్నపాలెం సెయింట్ ఆంటోనియస్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల, పడమటనర్సాపురం వశిష్ట విద్యామందిరం పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి.



ఎస్.నిశాంత్, 563 మార్కులు, జూలూరుపాడు హైస్కూల్

ఇల్లెందు: బుధవారం విడుదల అయిన టెన్త్ ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనపర్చారు. మాంటిస్సోరీ ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు పి.హృషిత 574, లియోన 572 మార్కులు పొందారు. మార్గదర్శిని ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో ఏ.లక్ష్మీచంద 570, ఇల్లెందు సింగరేణి హైస్కూల్‌లో ఆర్.గీతిక 548 మార్కులు సాధించారు. ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో 45 మందికి 38 మంది ఉత్తీర్ణులయ్యారు. జేబీఎస్ హైస్కూల్‌లో 33 మందికి 17 మంది, మొయిన్‌రోడ్ హైస్కూల్‌లో 20 మందికి 16 మంది, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల (ఓల్డ్)లో 46 మందికి 30 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇల్లెందు సోషల్ వెల్ఫేర్ గురుకులం (బాలికలు)73 మందికి 64 మంది, మైనార్టీ గురుకులం (బాలుర)లో 34 మందికి 30 మంది, సింగరేణి ఎయిడెడ్ హైస్కూల్‌లో 70 మందికి 61 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇల్లెందు ఏటీడీఓ పరిధిలో 15 ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లు ఉండగా ఏడు పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి.



పి.హృషిత, 574 మార్కులు, మాంటిస్సోరి స్కూల్

టేకులపల్లి: మండలంలోని బోడు హైస్కూల్‌లో 20 మందికి 18, కుంటల్ల హైస్కూల్‌లో 19 మందికి 12, సులానగర్ హైస్కూల్‌లో 31కి 30, బేతంపూడి హైస్కూల్‌లో 8కి 8, ముత్యాలంపాడు హైస్కూల్‌లో 19కి 14, బొమ్మనపల్లి హైస్కూల్‌లో 29కి 25, టేకులపల్లి హైస్కూల్‌లో 72కి 66, కేజీబీవీలో 31కి 25, ఎంజేపీ బాలుర గురుకులంలో 64కి 64, ఎంజేపీ బాలికల గురుకులంలో 65కి 64, గంగారం ఆశ్రమ పాఠశాలలో 49కి 43, కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో 38కి 37 మంది ఉత్తీర్ణులయ్యారు. బేతంపూడి హైస్కూల్, ఎంజేపీ బాలుర గురుకులం, జీహెచ్‌ఎస్ ఇంగ్లిష్ మీడియంలో వంద శాతం ఫలితాలు సాధించారు. ఎంజేపీ బాలుర గురుకులంలో సాయికుమార్ 549, టేకులపల్లి హైస్కూల్‌లో శ్రీహరిణి పవార్ 546 మార్కులు, ఎన్.గీత 545 మార్కులు, ఎంజేపీ బాలికల గురుకులంలో పి.తుల్యశ్రీ 540 మార్కులు, కె.వర్షిణి 538 మార్కులు సాధించారు.




సాయికుమార్, 549 మార్కులు, ఎంజేపీ బాలుర గురుకులం

ఇల్లెందురూరల్: రొంపేడు ఆశ్రమ బాలికల పాఠశాల, చల్లసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు నూరు శాతం, కొమరారం హై స్కూల్‌లో 89.3 శాతం, సుభాష్‌నగర్ హెస్కూల్‌లో 84.4 శాతం, చెన్నంగులగడ్డ ఆశ్రమ హైస్కూల్‌లో 97.5 శాతం, సుదిమళ్ల గిరిజన గురుకుల పాఠశాలలో 94.4 శాతం, బొజ్జాయిగూడెం ఆశ్రమ హెస్కూల్‌లో 86.6 శాతం ఉత్తీర్ణత సాధించారు. సుదిమళ్ల గిరిజన గురుకుల పాఠశాల నుంచి హేమలత 562, కేలోత్ జ్యోతి 538, ఆరెపుల శ్రావణి 536 మార్కులు, బొజ్జాయిగూడెం ఆశ్రమ పాఠశాల నుంచి కొర్సా రాకేష్ 509 మార్కులు, ఆనోత్ కిరణ్ 489 మార్కులు, ఇస్లావత్ చరణ్ 485 మార్కులు, రొంపేడు ఆశ్రమ పాఠశాలలో ధరావత్ విద్యశ్రీ 513 మార్కులు, జోష్ణవి, ఆజ్మీర పావని 496 మార్కులు, చల్లసముద్రం హైస్కూల్‌లో ధనలక్ష్మి 508 మార్కులు, సాత్విక 486 మార్కులు, కొమరారం హైస్కూల్‌లో పవన్ 539 మార్కులు, సాయిచరణ్ 486 మార్కులు సాధించారు.



హేమలత, 562 మార్కులు, సుదిమళ్ల గురుకులం





ఆర్‌ఎంపీలకు గుర్తింపు ఇవ్వాలి

టేకులపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని గ్రామీణ వైద్యుల సహాయక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు, ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 2న పాల్వంచ పెద్దమ్మగుడి వద్ద ఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరగనున్న సంఘం జిల్లా 8వ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వెంకట్రావు, నటరాజ్, పాషా పాల్గొన్నారు.

వితరణ

జూలూరుపాడు: పాపకొల్లు శ్రీ ముత్యాలమ్మ ఆలయానికి అదే గ్రామానికి చెందిన ధర్మరాజుల వెంకటనారాయణ మైకు సెట్ వితరణ చేశాడు. బుధవారం ఆలయ వార్షికోత్సవ సందర్భంగా రూ.15,000 విలువగల మైకు సెట్‌ను గ్రామపెద్దల ఆధ్వర్యంలో అందజేశాడు. బానోత్ నవీన్ రాథోడ్, గుగులోత్ శ్రీను, చందర్‌రావు పాల్గొన్నారు.

గడువు పెంచాలి

పాల్వంచ: కేటీపీఎస్ నుంచి బూడిద తరలింపునకు గడువు పెంచాలని స్థానికులు బి.కృష్ణ అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ.. కేటీపీఎస్ యాజమాన్యం మార్చి 31 వరకు మాత్రమే ఆర్డర్ ఇచ్చారని, గడువు పెంచాలని దరఖాస్తు చేసినప్పటికీ ఆర్డర్ ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా కేటీపీఎస్ యాజమాన్యం కోర్టు ఆర్డర్ ప్రకారం కాలపరిమితి లేకుండా బూడిద రవాణాకు పర్మిషన్ ఇవ్వాలన్నారు.



సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE

- ఖమ్మం, తల్లంపాడులో రాబోయే ఐటీ హబ్, త్రిస్టార్ హోటల్, స్కూల్, ఖమ్మం టు HYD హైవే ఫేసింగ్ వెంచర్‌లో DTCP ప్లాట్స్ అమ్మబడును. కాట్రవల్లి నాగరాజ్ సెల్: 93993 42239 [SCA 25003083]

Wanted

- మీ ఇంటివద్దనే వుంటూ Universal కంపెనీకి వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం: 25-30వేలు వరకు సంపాదించుకోండి. అడ్రస్ వాట్సాప్ చేయండి. సెల్: 95504 67459. [SCA 25003066]



సాక్షి క్లాసిఫైడ్స్

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు మా ప్రతినిధులను సంప్రదించండి

వివరాలకు :

ఖమ్మం	: 9010299957
	9705444182
పాల్వంచ	: 9705444183
భద్రాచలం	: 9951602914
మణుగూరు	: 9705944416
సత్తుపల్లి	: 9652868642
మధిర	: 9949927792

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇందిరమ్మ ఇళ్ల తుది సర్వే

జూలూరుపాడు: ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాపై బుధవారం జూలూరుపాడు మండల వ్యాప్తంగా అధికారులు తుది సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ డి.కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎల్-1లోని అర్హులను గుర్తించి గ్రామాల వారీగా జాబితాను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు చెప్పారు. అనంతారం గ్రామ పంచాయతీ మినహా 23 గ్రామ పంచాయతీల్లో 480 తుది సర్వే చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సుజాతనగర్: సీతంపేట బంజర గ్రామంలో రెవెన్యూ అధికారులు బుధవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డీటీ కె.నాగరాజు మాట్లాడుతూ... గుడిసెలు, ఇంటిపై టార్పాలిన్ కవర్లు కప్పుకున్నవారు, కిరాయికి ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లలో మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు.

వీడని ‘సర్వే’ చిక్కుముడి

ఇల్లెందురూరల్: రైతుల నుంచి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న భూమి సర్వే నంబర్ నిర్ధారణకు ల్యాండ్ సర్వే అధికారులు బుధవారం రెండోసారి సర్వే చేపట్టారు. మండలంలోని సీఎస్పీ బస్తీ గ్రామపంచాయతీ పరిధిలో ఇంటిగ్రేటెడ్ గురుకుల భవన సముదాయ నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు పరిశీలించారు. సదరు భూమికి పట్టా లేకపోవడంతో సర్వే నంబర్ 549 పరిధిలోని 20 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంటున్నట్లు ప్రకటిస్తూ భూమిలో ఫ్లెక్సీ పెట్టారు. తాము సాగు చేసుకుంటున్న భూమికి గతంలో రెవెన్యూ అధికారులు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇచ్చారని, అందులో సర్వే నంబర్ 618గా నమోదు చేశారని పేర్కొంటూ బాధిత రైతులు హైకోర్టును ఆశ్రయించారు. ఇందులో భాగంగా మార్చి 12న ల్యాండ్ సర్వే అధికారులు క్షేత్రస్థాయి సర్వే చేపట్టారు. కానీ నిర్ధారణపై స్పష్టత రాకపోవడంతో బుధవారం ల్యాండ్ సర్వే ఏడీ శ్రీనివాసులు, డీఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో మరోసారి సర్వే చేశారు. సర్వేయర్ ప్రియాంక, ఆర్‌ఐలు సింగరేణి, అటవీఅధికారులు పాల్గొన్నారు.